హైదరాబాద్‌లో మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీసు

రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న సంస్థ

హైదరాబాద్, మార్చి 19(నమస్తే తెలంగాణ): అమెరికాకు చెందిన ఫాస్ట్-ఫుడ్ సేవలు అందిస్తున్న మెక్ డొనాల్డ్స్..హైదరాబాద్‌లో అంతర్జాతీయ కార్యాలయాన్ని తెరవబోతున్నట్లు ప్రకటించింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అధికారిక ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మెక్‌డొనాల్డ్ చైర్మన్, సీఈవో క్రిస్ కెంప్జిన్స్కితోపాటు పలువురు కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ గ్లోబల్ ఆఫీస్‌తో 2 వేల మందికి పైగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీస్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంపై సీఎం హర్షం వ్యక్తం చేశారు. పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న సందర్భంలో మెక్ డొనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎంచుకోవటం గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సంస్థకు అవసరమైన వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతులనుంచి కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. దీంతో రైతుల ఆదాయం పెరగనున్నదని, రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటునందించినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మెక్‌డొనాల్డ్ సీఈవో క్రిస్ కెంప్జిన్స్కి మాట్లాడుతూ..హైదరాబాద్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన జీవన ప్రమాణాలుండటంతో తమ గ్లోబల్ ఇండియా ఆఫీస్ సెంటర్‌ను ఇక్కడ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో 38 మెక్ డొనాల్డ్స్ అవుట్ లెట్లు ఉన్నాయి.

పరిశ్రమకు మొండిచేయి

- బడ్జెట్‌లో కేటాయించింది 3527 కోట్లే
- పెండింగ్ సబ్సిడీలే 2500 కోట్లు
- కొత్త పారిశ్రామిక వాడలకు భూమేది?

హైదరాబాద్, మార్చి 19 (నమస్తే తెలంగాణ): పారిశ్రామికరంగానికి ఇబ్బందులు తప్పేలా కనిపించడం లేదు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పారిశ్రామిక రంగానికి అరకొర నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నది. ఇప్పటికే సబ్సిడీలకోసం రూ.2,500 కోట్ల బకాయిలు చెల్లించాల్సివుండగా..2025-26 బడ్జెట్‌లో పరిశ్రమల శాఖకు రూ.3,527 కోట్లు మాత్రమే కేటాయించింది. వీటిలో మూడో వంతు సబ్సిడీలకే చెల్లించాల్సి వుంటుంది. దీంతో పేరుకుపోయిన బకాయిలు విడుదలవుతాయో, లేదో అనే సందేహాలు పారిశ్రామిక వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. వీటితో పాటు అనేక కొత్త పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించడం విశేషం. తాజా బడ్జెట్‌లో పరిశ్రమలు, వాణిజ్య శాఖకు ఎస్టాబ్లిష్‌మెంట్ పద్దు కింద రూ.115 కోట్లు, స్కీమ్‌లకు రూ.3,783 కోట్లు కలిపి మొత్తం రూ.3,527 కోట్లు కేటాయించింది. ఇందులో ప్రోత్సాహకాలకు రూ.1,730 కోట్లు, గ్రామీణ, చిన్నతరహా పరిశ్రమలకు రూ.1,049.50 కోట్లు, మూలధన పనులకు రూ.371 కోట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు రూ.137.5 కోట్లు ప్రతిపాదించింది. వచ్చే ఐదేండ్లలో రూ.4,000 కోట్లతో 25 వేలకుపైగా కొత్త ఎంఎస్ ఎంఈ పరిశ్రమలను స్థాపించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపింది. రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో గ్రీన్‌ఫీల్డ్ ఫార్మా క్లస్టర్లు ఏర్పాటుచేస్తామని, ఇందులో యాంటీ బయోటిక్స్, సింథటిక్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, న్యూట్రాస్యూటికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు, కాస్మోటిక్స్ తదితర వాటికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపింది. పారిశ్రామిక వికేంద్రీకరణే లక్ష్యంగా 2050 నాటికి రాష్ట్రమంతటా పారిశ్రామిక వృద్ధి జరగాలనే ఉద్దేశంతో మెగా మాస్టర్‌ప్లాన్-2050ని రూపొందించినట్టు వెల్లడించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఐటీ, ఫార్మా, హెల్త్‌కేర్, ఫుడ్‌ప్రాసెసింగ్, స్పోర్ట్స్, ఆటోమొబైల్, గార్మెంట్స్, మెటల్‌వేర్, చేనేత, ఆభరణాలు తదితర క్లస్టర్లను ఏర్పాటుచేసి పరిశ్రమల అభివృద్ధికి చర్యలు తీసుకోవడంతోపాటు హైదరాబాద్-వరంగల్ పారిశ్రామిక కారిడార్ ఎన్‌హెచ్-163కి ఇరువైపులా పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని తెలిపింది. అయితే కొత్త పారిశ్రామికవాడల ఏర్పాటుకు భూసేకరణ సమస్యగా మారింది. భూసేకరణ విషయంలో రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ప్రభుత్వం అసైన్డ్‌భూములు, పచ్చని పంట పొలాలను పారిశ్రామికవాడలుగా మార్చేందుకు వరుస నోటిఫికేషన్లను జారీచేస్తున్నప్పటికీ, రైతులు మాత్రం తమ భూములు వదులుకునేందుకు ససేమిరా అంటున్నారు.

హైదరాబాద్-వియత్నాం మధ్య డైరెక్ట్ ఫ్లైట్

ప్రారంభించిన వియట్‌జెట్ విమానయాన సంస్థ

హైదరాబాద్, మార్చి 19: వియత్నాం వెళ్లే విమాన ప్రయాణికులకు మరో సర్వీసు అందుబాటులోకి వచ్చింది. వియట్‌జెట్.. వియత్నాంకు డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసును బుధవారం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చింది. వారానికి రెండు రోజులు మంగళ, శనివారాల్లో ఈ సర్వీసు నడుపుతున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రతి మంగళవారం వియత్నాంలోని హోచిమిన్ నగరంలో రాత్రి 7.40 గంటలకు బయలుదేరే వీజే-1803 విమాన సర్వీసు హైదరాబాద్‌కు రాత్రి 10.35 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో రాత్రి 11.35 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి ఆ మరుసటి రోజు ఉదయం 5.30 గంటలకు (భారత్ కాలమానంకంటే వియత్నాం కాలమానం 1.30 గంటలు ముందుంటుంది) హోచిమిన్ సిటీకి చేరుకోనున్నది.



దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayindia

ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

No.Y/C.210/Halt/Notifications/2024-25

తేది: 14-03-2025

PUB/0281

దిగువ తెలిపిన కాలవ్యవధి కొరకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన హాల్ట్ ఏజెంట్ పోస్ట్ నియామకం కొరకు సంబంధిత హాల్ట్ స్టేషన్ గల ఏరియాలోని ప్రధానంగా శాశ్వత నివాసులు అయిన అర్హతగల వ్యక్తుల నుండి భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్ డివిజన్, సికింద్రాబాద్-500025 వారు దరఖాస్తులు కోరుతున్నారు. నియమించబడే హాల్ట్ ఏజెంట్ కొరకు హాల్ట్ స్టేషన్ల వివరాలు దిగువ ఇవ్వబడినవి.

క్ర. సం.	హాల్ట్ స్టేషన్ పేరు/కోడ్	సమీప స్టేషన్	స్టేషన్ల మధ్య	సెక్షన్	కాంట్రాక్ట్ కాలం
1	శ్రీనివాసనగర్ (SHAN)	మాసాయిపేట్	మాసాయిపేట్ నుండి వడియారం	సికింద్రాబాద్-ముద్ఖేడ్	(5) ఐదు సంవత్సరాలు
2	అల్వాల్ (ALW)	బొల్లారం	మల్కాజ్‌గిరి నుండి బొల్లారం	సికింద్రాబాద్-ముద్ఖేడ్	
3	బొల్లారం బజార్ (BOZ)	బొల్లారం	మల్కాజ్‌గిరి నుండి బొల్లారం	సికింద్రాబాద్-ముద్ఖేడ్	
4	అప్పాయిపల్లి (APMR)	గజ్వేల్	మనోహరబాద్ నుండి గజ్వేల్	మనోహరబాద్ - సిద్దిపేట	
5	నాచారం (NCRM)	మనోహరబాద్	మనోహరబాద్ నుండి గజ్వేల్	మనోహరబాద్ - సిద్దిపేట	స్టేషన్లు బ్లాక్ స్టేషన్లుగా ప్రారంభ మయ్యేంత వరకు తాత్కాలికం
6	లక్డారం (LKDM)	గజ్వేల్	గజ్వేల్ నుండి సిద్దిపేట	మనోహరబాద్ - సిద్దిపేట	
7	దుద్దెడ (DDDA)	సిద్దిపేట	గజ్వేల్ నుండి సిద్దిపేట	మనోహరబాద్ - సిద్దిపేట	
8	కుస్సి (KUSI)	మాగనూర్	మాగనూర్ నుండి కృష్ణా	దేవరకద్ర-కృష్ణా	(5) ఐదు సంవత్సరాలు
9	దాసరదొడ్డి (DDDI)	మాగనూర్	జల్లయిర్ నుండి మాగనూర్	దేవరకద్ర-కృష్ణా	

దరఖాస్తు చేయు విధానం: అన్ని విధాలుగా పూర్తి చేసిన మరియు జతచేసిన అన్నింటితో దరఖాస్తులు తగిన విధంగా సీలు వేయాలి మరియు దిగువ తెలిపిన ప్రదేశం వద్ద ఏర్పాటుచేసిన డ్రాప్ బాక్స్‌లో వేయాలి.

చిరునామా/ ప్రదేశం	టెండరు హాల్, DRM/HYBs కాంపౌండ్, పాత RPF ఆఫీస్, హైదరాబాద్ భవన్ ప్రక్కన, సికింద్రాబాద్-500025
తేది	28.03.2025
సమయం	10.00 గం. నుండి 12.00 గం.

గమనిక:

1. 28-03-2025న 12.00 గం. తర్వాత అందిన దరఖాస్తులు అంగీకరించబడవు.
2. పై టెండరుకు సంబంధించి ఏదైనా స్పష్టీకరణ మరియు వివరాల కొరకు డివిజినల్ రైల్వే మేనేజర్ (కమర్షియల్), హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్-500025 వారి కార్యాలయాన్ని ఏదైనా పని రోజున వ్యాపార వేళలలో నిరభ్యంతరంగా మీరు సంప్రదించవచ్చును.
3. దరఖాస్తులను దక్షిణ మధ్య రైల్వే వెబ్‌సైట్ (www.scr.indianrailways.gov.in) నుండి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

A0352 సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్

అమ్మకం ప్రకటన - సహిత - ఇ-వేలం

భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల శాఖ

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2, హైదరాబాద్ వద్ద

1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్-500001. ఫోన్ నెం. 040-24756467

RP No. 148/2023 తేది: 10-03-2025

రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993తో చదువబడే ఆదాయ పన్ను చట్టం, 1961కు రెండవ షెడ్యూల్‌లోని రూల్ 38.52(2) క్రింద అమ్మకం ప్రకటన

(CH 1) పంజాబ్ నేషనల్ బ్యాంక్, సైఫాబాద్ బ్రాంచి, 6-1-73, 1వ అంతస్తు, సాయిదీప్లాజా, లక్డీకాపూల్, ఖైరతాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500004, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు దాని డిస్ట్రిక్ట్ హెడ్ ...**సర్టిఫికెట్ హోల్డర్**

(CD 1) శ్రీ తునియా శంకర్ బాబూరావు, ''ఎలైట్ సెక్యూరిటీ ఫోర్స్'' యాజమాని, ఇం.నెం.10-3-521/11, బి-63/ఎఫ్3, పి.ఎస్.నగర్ మాసాబ్ ట్యాంక్ సమీపాన, విజయ్‌నగర్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500057, మరియు ఇం.నెం.10-2-289/120/49/4, ఫ్లాట్ నెం.4/బి-ఎ, 1 బిఆర్‌ఎస్ క్లాసిక్ అపార్ట్‌మెంట్స్ పి.ఎస్.నగర్, విజయ్‌నగర్ కాలనీ, కరణ్ హాస్పిటల్స్ ఎదురుగా, మాసాబ్ ట్యాంక్ సమీపాన, హైదరాబాద్-500057,

(CD 2) శ్రీమతి తునియా రాజకుమారి భర్త తునియా శంకర్ బాబూరావు, ఇం.నెం.10-2-289/120/49/4, ఫ్లాట్ నెం.4/బి-ఎ 1 బిఆర్‌ఎస్ క్లాసిక్ అపార్ట్‌మెంట్స్ పి.ఎస్.నగర్, విజయ్‌నగర్ కాలనీ, కరణ్ హాస్పిటల్స్ ఎదురుగా, మాసాబ్ ట్యాంక్ సమీపాన, హైదరాబాద్-500057,

(CD 3) మెసర్స్ ఎలైట్ సెక్యూరిటీ ఫోర్స్ లిమిటెడ్, ఇం.నెం.10-3-521/11, బి-63/ఎఫ్3, పి.ఎస్.నగర్ మాసాబ్ ట్యాంక్ సమీపాన, విజయ్‌నగర్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500057, ...**సర్టిఫికెట్ డెటార్స్**

రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993లోని సెక్షన్ 19(22) క్రింద గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-II, హైదరాబాద్ వారిచే RP నం. 148 ఆఫ్ 2023 తేది: 03.06.2023 కలిగిన రికవరీ సర్టిఫికెట్ జారీ చేయబడింది.

సర్టిఫికెట్ డెటార్స్ నుండి ఆదాయ పన్ను చట్టం, 1961కు రెండవ మరియు మూడవ షెడ్యూల్స్ మరియు పైన తెలిపిన రికవరీ సర్టిఫికెట్‌లో నిర్దేశించిన **రూ. 3,90,84,753.83/-** (మూడు కోట్ల తొంబై లక్షల ఎనబై నాలుగు వేల ఏడు వందల యాబై మూడు రూపాయల ఎనబై మూడు పైసలు మాత్రమే) మరియు వడ్డీ, వ్యయాలు మొదలగు వాటిని రాబట్టుకొనుట కొరకు RP నం. 148 ఆఫ్ 2023 లో రికవరీ ప్రొసీడింగ్స్‌ను దిగువ సంతకందారు ప్రారంభించారు, రికవరీ సర్టిఫికెట్‌కు అనుగుణంగా దీనితో జతపరచబడిన షెడ్యూలులో తెలిపిన తనఖా పెట్టిన/ జప్తుచేయబడిన ఆస్తి అమ్మకానికి దిగువ సంతకందారు ఉత్తర్వు జారీ చేసారు, మరియు శ్రీ తునియా శంకర్ బాబూరావు & ఇతరుల నుండి (ఇంతకుముందు రాబట్టుకున్న ఏవేని మొత్తాలు తగ్గించుకుని) గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, DRT వారిచే జారీ చేయబడిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం **24.04.2025** నాటికి (అమ్మకం కొరకు నిర్ణయించిన తేది) మొత్తం **రూ. 3,90,84,753.83/-** (మూడు కోట్ల తొంబై లక్షల ఎనబై నాలుగు వేల ఏడు వందల యాబై మూడు రూపాయల ఎనబై మూడు పైసలు మాత్రమే) [డిక్రీ అమౌంట్] ప్లస్ వడ్డీ మరియు వ్యయం బకాయి చెల్లించాల్సి ఉంది.

ఏదైనా వాయిదా ఉత్తర్వు లేకపోతే సదరు ఆస్తి **24.04.2025** న ఇ-వేలం ద్వారా విక్రయించబడుతుందని మరియు సర్వీస్ ప్రొవైడర్ **"M/s 4 క్లోజర్ హైదరాబాద్", ద్వారా వెబ్‌సైట్ https://bankauctions.in** ద్వారా **"ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా బిడ్డింగ్ జరుగుతుంది** అని ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. **సంప్రదించు వ్యక్తి: శ్రీ జయ ప్రకాష్ రెడ్డి & సంప్రదించు నం. +918142000064. మెయిల్ ID: prakash@bankauctions.in.**

మరిన్ని వివరాలకు సంప్రదించండి: **శ్రీ మోతుకూరి శ్రీనివాస్ (చీఫ్ మేనేజర్),** పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ శాస్త్ర సెంటర్-హైదరాబాద్ రీజెన్సీ ప్లాజా, మైత్రీ విహార్ ఏరియా, గాయత్రి నగర్, ప్లాట్ నెం.3, అమీర్‌పేట్, హైదరాబాద్-500038, మొబైల్ నెం.9850034405, **మెయిల్ ఐడి:** cs4732@pnb.co.in. ఏదేని విచారణ, షెడ్యూలు ఆస్తి యొక్క తనఖీ కొరకు, టైటిల్ డీడ్స్ కాపీల పరిశీలన కొరకు మరియు తాజా కాతాట్టు రుణభారాల సర్టిఫికెట్‌ని పరిశీలించి మరియు వేలం అమ్మకం కొరకు ఉంచబడిన ఆస్తి యొక్క టైటిల్‌కు సంబంధించి తమ సొంత విచారణలు జరుపుకుని సంతృప్తి చెందగలరు.

నియమాలు మరియు నిబంధనలు

1. స్థిరాస్తి అమ్మకం షెడ్యూలులో తెలిపిన విధంగా